ఇది దగాకోరు ప్రభుత్వం



రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న కంబాల జోగులు, చిక్కాల రామారావు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు

పాయకరావుపేట: రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ సమన్వయ కర్త కంబాల జోగులు ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి, రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు కూటమి నాయకులు, టీడీపీ అధినేత నాయకుడు చంద్రబాబు 143 హామీలను ప్రజలకు ఇచ్చారన్నారు. సూపర్ సిక్స్ హామీలైన తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఆర్థిక సాయం తదితర హామీలను ఇంతవరకు నెరవేర్చకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సకాలంలో అందించారని చెప్పారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓటు వేసి మోసపోయారన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీలు అమలు చేయలేని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమే కాకుండా వైఎస్సార్ సీపీ నాయకుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడతున్నారని తెలిపారు. రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పారు. కూటమి నాయకులు, చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని, జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట, ఎస్.రాయవరం జెడ్పీటీసీలు లంక సూరిబాబు, కాకర దేవి, పాయకరావుపేట, ఎస్.రాయవరం ఎంపీపీలు ఇసరపు పార్వతీ తాతారావు, కె.వెంకటలక్ష్మి, కోటవురట్ల జెడ్పీటీసీ సిద్ధబత్తుల ఉమాదేవి సత్తిబాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ మాజీ మండల అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, కొణతాల శ్రీను, పార్టీ కోటవురట్ల అధ్యక్షుడు కిల్లాడ శ్రీను, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పాయకరావుపేట, నామవరం పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు దేవవరపు రాజేష్ ఖన్నా, కె.కె.ఆర్.ఎస్. లత, మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పార్టీ జిల్లా కార్యదర్శులు మధువర్మ, దేవవరపు వెంకటేశ్వరరావు, యజ్జల సత్యనారాయణ, నక్కపల్లి వేంపాడు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, పార్టీ ఎస్సీ సెల్ మండల, పట్టణ అధ్యక్షులు బోడపాటి గోవిందు, డి.నానాజీ, బీసీ సెల్ అధ్యక్షుడు పక్కుర్తి లోవ, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొంకిపూడి రామకృష్ణ, సర్పంచ్‌లు వంగలపూడి రామారావు, కోడ కోటేశ్వరరావు, పన్నీరు బాబ్జి, వైఎస్సార్‌సీపీ నక్కపల్లి మండల అధ్యక్షుడు నర్సింహమూర్తి, ఎంపీటీసీలు కొంతం నరేష్, పల్లేల రామలక్ష్మి లక్ష్మణరావు, కోనే పుత్రరావు, పెనుమత్స నాగేశ్వరరావు, బీసీ నాయకులు దోమాడ సుందరరావు, కేశనకుర్తి సత్తిబాబు, మహిళ నాయకులు పులి సీతారత్నం, అడనా శ్రావణి, బొడ్డా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కంబాల జోగులు, నాయకులు

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం



యలమంచిలి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు,వైఎస్సార్‌సీపీ నాయకులు



యలమంచిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్‌ఐకు వినతిపత్రం అందజేస్తున్న కన్నబాబురాజు

మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి రూరల్: గత సార్వత్రిక ఎన్నికల సమయంలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా చంద్రబాబు అండ్ కో రాష్ట్ర ప్రజలను మోసగించారని , రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే కన్నబాబు అన్నారు.సూపర్ సిక్స్ అంటూ బూటకపు మేనిఫెస్టోను ప్రకటించి ప్రజలను వంచించారన్నారు.చంద్రబాబు,కూటమి నాయకులు ప్రజలకు వెన్నుపోటు పొడిచి సరిగ్గా ఏడాది పూర్తయిందని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధిష్టానం పిలుపు మేరకు బుధవారం యలమంచిలి పట్టణంలో వెన్నుపోటు దినం పేరుతో చేపట్టిన నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు. గాంధీనగరంలోని పార్టీ కార్యాలయం నుంచి ఎల్ఐసీ కూడలి,దిమిలిరోడ్డు కూడలి మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు.ప్లకార్డులు ప్రదర్శిస్తూ చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ శ్రేణులనుద్దేశించి కన్నబాబురాజు మాట్లాడుతూ అమలు చేయలేమని తెలిసి కూడా ఇష్టారాజ్యంగా 143 హామీలతో మేనిఫెస్టోను తీసుకు వచ్చారని తెలిపారు. అధికారం చేపట్టిన మరుక్షణం నుంచి ఆర్థిక స్థితి బాగాలేదంటూ మేనిఫెస్టోను మూలన పడేశారన్నారు.కూటమి ప్రభుత్వం అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ..నారా లోకేష్ రచించిన రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా విభాగం యాక్టివిస్టులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని చెప్పారు.ఏడాదిలోనే ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత బాగా పెరిగిందన్నారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు,కూటమి పార్టీల నాయకులు కళ్లుతెరిచి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడం మానుకుని, ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొద్దపు ఎర్రయ్యదొర,మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు,అర్రెపు గుప్తా,దేశంశెట్టి శంకరరావు,సేనాపతి రాము,ఉద్దండం త్రినాథరావు,రాపేటి సంతోష్,దూది నర్సింహమూర్తి,దాసరి కుమార్,పిల్లా త్రినాథ్,దుంగా అచ్యుతరావు,గొట్టిముక్కల శ్రీనుబాబు,కిషోర్‌రాజు,జెడ్పీటీసీ ధూళి నాగరాజు,కోన బుజ్జి,నర్మాల కుమార్, జెడ్పీటీసీ పెంటకోట సోము,ఆడారి అచ్చియ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

'వెన్నుపోటు దినం'కు తరలి వెళ్లిన నేతలు



పాయకరావుపేట తరలివెళ్లిన ఎస్.రాయవరం మండల పార్టీ శ్రేణులు

ఎస్.రాయవరం: నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేటలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి ఎస్.రాయవరం మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. జెడ్పీటీసీ కాకర దేవి,ఎంపీపీ కేసుబోయిన వెంకటలక్ష్మిల సారథ్యంలో నియోజకవర్గం కేంద్రానికి వెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొణతాల శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మధువర్మ, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, నాయకులు వియ్యపు రమణ,గణగళ్ల రాజేష్,చేపలరాజు,చేకూరి శ్రీరామ చంద్రరాజు,కర్రి వరహాలు, నక్కా నాగేశ్వరరావు,అద్దేపల్లి బొజ్జన్న, నల్లపరాజు వెంకటరాజు,పాలుమూరి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

'కూటమి'కి గుణపాఠం ఖాయం

మునగపాక: ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలో గుణపాఠం చెప్పడం ఖాయమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మళ్ల సంజీవరావు అన్నారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా బుధవారం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయం నుంచి జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అక్కడ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని శాంతియుతంగా ఆందోళన నిర్వహించారు.అనంతరం డీటీ శేషుబాబుకు వినతి అందజేశారు.ఈసందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరిట ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక విస్మరించడం విచారకరమన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. చంద్రబాబు,పవన్‌కల్యాణ్,బీజేపీ నేతలు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. కూటమి తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికలు ఎపుడు వచ్చినా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలంతా వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు భీముని వెంకటేశ్వరరావు, కాండ్రేగుల నూకరాజు,దాసరి అప్పారావు, దొడ్డి బాలాజీ,షేక్ ఇస్మాయిల్,నరాలశెట్టి సూర్యనారాయణ,మద్దాల వీరునాయుడు,మొల్లేటి శంకర్, దొడ్డి వరహా, బొడ్డేడ శ్రీను, లంబా అప్పారావు, కాండ్రేగుల జగన్, ఆడారి కాశీబాబు, టెక్కలి కొండలరావు,చదరం నాయుడు, గుంట్ల అప్పారావు,పెంటకోట అప్పలనాయుడు,ఇందల నాయుడు,చిరంజీవి,రాయి బుజ్జి,పెతకంశెట్టి రామజోగినాయుడు,నాయుడు అప్పలనాయుడు,సుందరపు తాతాజీ, రాపేటి పరమేష్, నరేంద్ర,కుమార్,పిట్టా మంగారెడ్డితో పాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మునగపాకలో పార్టీ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

క్లుప్తంగా

వెంకన్న ఆలయానికి విరాళం



వెంకన్న ఆలయానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

మునగపాక: స్థానిక బైపాస్ రోడ్డులో రూ. 5 కోట్ల వ్యయంతో చేపట్టిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం మునగపాకకు చెందిన టెక్కలి వెంకటప్పారావు,కుమారి దంపతులు రూ.10,116 నగదును విరాళంగా కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల జగ్గారావు, వెలగా శ్రీనివాసరావు, పొలిమేర గణేష్,పెంటకోట ఉమేష్, బొడ్డేడ రాముునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



డీటీ శేషుబాబుకు వినతి అందజేస్తున్న బ్రహ్మాజీ

మునగపాక: కౌలు రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సీఐటీయూ నేత ఎస్.బ్రహ్మాజీ కోరారు. కౌలు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయన బుధవారం డీటీ శేషుబాబుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించారని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకంలో కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.వినతి అందజేసిన వారిలో వేగి శివ, వేగి సూరప్పారావు, పి.అప్పలనాయుడు తదితరులున్నారు.

మోదకొండమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న నాగరాజు,ఉష దంపతులు

మునగపాక: స్థానిక బైపాస్ రోడ్డులో నిర్మిస్తున్న మోదకొండమ్మ ఆలయ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మునగపాకకు చెందిన వియ్యపు నాగరాజు,ఉష దంపతులు ఆలయ నిర్మాణానికి బుధవారం రూ.20వేల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు బుధవారం ఆటల పోటీలునిర్వహించినట్టు గ్రంథాలయాధికారి జనార్దన్ తెలిపారు. ఈ పోటీల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని, ముగింపురోజుబహుమతులుఅందజేస్తామన్నారు.

ఘనంగా వెంకన్న విగ్రహ ఊరేగింపు



శరణ్య వేంకటేశ్వరస్వామి పంచలోహ విగ్రహం, కోలాటం ఆడుతున్న మహిళలు

ఎస్.రాయవరం: మండలంలోని అడ్డురోడ్డు లక్ష్మీరాజు వీధిలో నూతనంగా నిర్మించిన శరణ్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా స్వామివారి పంచలోహ విగ్రహాన్ని బుధవారం భారీ ఎత్తున ఊరేగించారు. కోలాటాలు, మేళతాళాల మధ్య తిమ్మపురం,కొరుప్రోలు, పెదగుమ్ములూరులలో ఈ ఊరేగింపు సాగింది. గురువారం శరణ్య వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.



నూతనంగా నిర్మించిన శరణ్యవేంకటేశ్వరస్వామి ఆలయం

యోగాలో పీఈటీలకు శిక్షణ

ఎస్.రాయవరం: యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు పాఠశాలల పీఈటీలు పెదగుమ్ములూరు ఉన్నత పాఠశాలలో బుధవారం శిక్షణ పొందారు. వీరు గ్రామస్థాయిలో శిక్షణ అందజేస్తారు. జూన్ 15 న రేవుపోలవరంలో భారీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మండల యోగా శిక్షకులు లోవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు ప్రేమ్‌కుమార్ శ్రీనివాసరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



యోగా చేస్తున్న పీఈటీలు

యాంత్రీకరణతో ఖర్చు ఆదా

నక్కపల్లి: సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడంతోపాటు, యాంత్రీకరణ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉద్దండపురం, నెల్లిపూడి, వేంపాడు గ్రామాల్లో బుధవారం రైతులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీటీ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజమండ్రి వాణిజ్య పంటల పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ రైతులు సంయుక్తంగా వ్యవసాయం చేసి, ఒకే యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అన్ని రకాల సమస్యలను చీడపీడలను నియంత్రించవచ్చని తెలిపారు. రైతు ఉత్పత్తిదారులు సంస్థగా ఏర్పడటం ద్వారా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సహాయం కూడా పొందవచ్చని చెప్పారు. కొబ్బరి వంటి దీర్ఘకాలిక తోటలలో విత్తన ఎంపిక చాలా కీలమన్నారు. బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సంరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎద వరి సాగు చేయడం ద్వారా ఖర్చులు గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఉద్యానవన శాస్త్రవేత్త ఎం.శివ మాట్లాడుతూ కొబ్బరిలో తట్టుకాలయ నియంత్రణ , కొమ్ముపురుగు, ఎర్రముక్కపురుగు, బంక తెగులు, తెల్లదోమల యాజమాన్యపద్ధతుల గురించి వివరించారు. జీవన ఎరువులు ట్రైకోడెర్మా చివరి దమ్ములో చల్లుకోవడం ద్వారా తెలుగు రాకుండా పంటలను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

భారీ వాహనాలతో రోడ్లు ఛిద్రం

పట్టించుకోని అధికారులు



పాడైపోయిన రోడ్డు

అచ్యుతాపురం రూరల్ : భారీ వాహనాలతో రోడ్లు ఛిద్రమవుతున్నాయి. ప్రధానంగా మండల కేంద్రం అచ్యుతాపురంలో భారీ వాహనాల రాకపోకలతో రోడ్లు అధ్వానంగా మారాయి. పరిశ్రమల నుంచి వచ్చే భారీ వాహనాలు అచ్యుతాపురం పంచాయతీ రోడ్డులో నడుస్తుండడంతో దారంతా పూర్తిగా పాడైపోతోంది. ఈ మార్గంలో దేవాలయాలు, పంచాయతీ కార్యాలయం, గ్రంథాలయం, మహిళా హాస్టల్, ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఇప్పటికే రెండు సార్లు గ్రంథాలయానికి చెందిన విద్యుత్ తీగను ఒక భారీ వాహనం తెంపుకొని పోవడంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. స్థానికంగా ఉన్న కృష్ణుని దేవాలయం, నూకాలమ్మ అమ్మవారికి, ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే భక్తులు, పిల్లలు భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్డు దాటడానికి భయాందోళనలు చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించిన భారీ వాహనాలు రాకపోకల కట్టడికి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



భారీ వాహనం కారణంగా తెగిన గ్రంథాలయం విద్యుత్ తీగలు

పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలి



మధ్యాహ్న భోజన పథకంపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

కోటవురట్ల: మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా నిర్వహించాలని హెచ్ఎం ఎ.వి.శ్రీనివాసమూర్తి సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, ఆయాలతో బుధవారం సమావేశం నిర్వహించి పథకం నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం వంటకాలను రుచికరంగా అందించాలన్నారు. పాత్రలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహారపదార్థాల్లో నాణ్యత ఉండేలా చూడాలన్నారు. హెచ్ఎం నానిమణిమోహన్ పాల్గొన్నారు.

నేడు దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట

కశింకోట: మండలంలోని తాళ్లపాలెం దుర్గానగర్‌లో దుర్గాదేవి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట, శిఖర ప్రతిష్ట కార్యక్రమం గురువారం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్న సమారాధన జరుగుతుందని తెలిపారు.

పచ్చిరొట్ట ఎరువులతో నేలకు సారం

భూసార పరీక్షలకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి

మునగపాక: ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి సీహెచ్ జ్యోత్స్నకుమారి సూచించారు. మండలంలోని మూలపేటలో బుధవారం బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం,అనకాపల్లి జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త నిర్వహణలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులను వేయడం ద్వారా భూమి గుల్లబడి పంటల సాగుకు మేలు జరుగుతుందన్నారు. తద్వారా ఆశించిన దిగుబడులు సాధించవచ్చన్నారు.విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీ హరిరావు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. భూసార పరీక్షలకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలన్నారు.పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ విజయరాజి మాట్లాడుతూ పశుగ్రాస సాగులో యూరియా వినియోగం తగ్గించాలన్నారు. వీఏఏ భవాని,వీహెచ్ఏ తులసీ తదితరులు పాల్గొన్నారు.



మూలపేటలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వాడ్రాపల్లిలో ఉచిత వైద్య శిబిరం

మునగపాక: వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. మండలంలో ని వాడ్రాపల్లిలో బుధవారం మునగపాక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆయన రోగులకు మందులు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. క్రమం తప్పకుండా బీపీ,మధుమేహం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సీహెచ్‌వో దేవకాంత, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజు

అలరించిన పాటల పోటీలు

యలమంచిలి రూరల్: ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకుని యలమంచిలి గుర్రప్ప కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి పాటల పోటీలు అలరించాయి. తెలుగు రాష్ట్రా ల్లో వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 72 మంది పాల్గొన్నారు. మొదటి బహుమతి అనకాపల్లికి చెందిన ఆర్ సన్యాసిరావు పొందారు.అతనికి నిర్వాహకులు రూ.4వేల నగదు, జ్ఞాపిక బహూకరించారు.హైదరాబాద్‌కు చెందిన కె. దుర్గాప్రసాద్ ద్వితీయ బహుమతి,తణుకు నుంచి వచ్చిన ఎ. రాజు తృతీయ బహుమతి, యలమంచిలికి చెందిన సి.డి.వి. తేజస్వి ప్రోత్సాహక బహుమతి పొందారని నిర్వాహకుడు మత్తుర్తి రామారావు బుధవారం తెలిపారు.పాటల పోటీల్లో పాల్గొన్న గాయనీ,గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వివిధ సినిమాల్లో ఆలపించిన మధురగీతాలను పోటాపోటీగా పాడారు. అనంతరం నిర్వహించిన సంగీత విభావరి అలరించింది.



పాటల పోటీల్లో మొదటి బహుమతి పొందిన సన్యాసిరావు

పలు కేసుల్లో నిందితుడు అరెస్టు

అనకాపల్లి: పలు కేసుల్లో నిందితుడైన పాయకరావుపేట మండలం మంగవరం గ్రామానికి చెందిన యాండ్ర సత్తిబాబును కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 3వ తేదీన అరెస్టు చేసినట్టు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సుధీర్ చెప్పారు. కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు. దీంతో విశాఖ కేంద్ర కారాగారానికి పంపినట్టు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సుధీర్ చెప్పారు.